REGD. NO. 40 A. | విడి ప్రతి 12 నయాపైసలు | 1-11-57 శుక్రవారం

# జమీన్ రైతు

సంపుటి 29 : మేనేజింగ్ ఎడిటర్ : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి : సంచిక 44

## ఆంధ్రలో కాంగ్రెస్ ముఠాచేష్టలకు బలిగాకముందే

# రాష్ట్రబాధ్యతలు భారతకాంగ్రెస్ స్వీకరించాలె!

ఆంధ్ర కాంగ్రెస్ వ్యవహారాలు రోజు రోజుకు మరింత అధ్వాన్నమై పోతుండడం విచారకరమైన విషయం.

ఈ వారంలో జరిగిన ఆంధ్ర కాంగ్రెస్ సమావేశంలో మాజీ మంత్రులు చంద్రమౌళి, చెన్నారెడ్డి, లచ్చన్న గార్లపై క్రమశిక్షణ చర్యదీసుకొనుటకు అధ్యక్షునికి పూర్తి అధికారాలిస్తూ తీర్మానించబడింది. ఈ క్రమశిక్షణ చర్యకు వారు తెల్పిన కారణాలు యీ మాజీమంత్రులు భూసంస్కరణలు, బస్సుల జాతీయకరణంలాంటి సంస్కరణలను వ్యతిరేకిస్తున్నారని, కాంగ్రెస్‌మీద వ్యతిరేక ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ తీర్మానంలో వున్నది.

ఈ మాజీమంత్రులు ముగ్గురుగూడా సంయుక్తంగా ఒక ప్రకటన చేస్తూ, తాము యీ సంస్కరణలకు ఏనాడూ వ్యతిరేకులం కామని, పైగా ప్రభుత్వమే భూస్వాములు తమ భూములను ఆక్రాంతం గావించుటకు వీలుగా, అర్ధ సెన్సు ప్రకటించి భూస్వాములకు వ్యవధి నిచ్చి, భూసంస్కరణల ప్రయోజనాన్ని వమ్ము చేస్తున్నదని ప్రకటించారు. తాము కాంగ్రెస్‌కు వ్యతిరేకులం కామనిగూడా తెలియజేశారు.

ఏది కాంగ్రెస్ వ్యతిరేకచర్య? ఏది కాదు? ఎవరు కాంగ్రెస్ వ్యతిరేకులు? ఎవరు కారు? యీ ప్రశ్నలకు సమాధానం చెప్పడం, ఆంధ్రరాష్ట్రానికి సంబంధించినంత వరకు, చాలచిక్కుగానే వుంటుంది. పాత గ్రంథం తిరగవేస్తే, ఆంధ్రలో ఒక్కరూ కాంగ్రెస్ సభ్యులుగా వుండుటకు అర్హులు కారేమో!

ఎన్నో వుప ఎన్నికలలో కాంగ్రెస్‌కు ప్రత్యక్షంగా వ్యతిరేకం చేసినవారున్నారు. పిర్యాదులు చేయబడ్డా కడకు విచారణ జరిపిన పాపానగూడా పోలేదు రాష్ట్రకాంగ్రెస్. మద్యనిషేధంవంటి కాంగ్రెసుకు అతిప్రధానమైన సమస్యలమీద వ్యతిరేకాభిప్రాయాలు వెలిబుచ్చుతున్న వారున్నారు. ప్రభుత్వ విధానాలకు సంబంధించి శాసనసభలోనే తీవ్ర విమర్శలు చెలరేగుతుంటాయి. వీటన్నిటిని రాష్ట్ర కాంగ్రెస్ సంఘం ఏనాడూ పట్టించుకోలేదు.

ఇంతెందుకు, శ్రీ గోపాలరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండగా, ఉపముఖ్యమంత్రిగావుండిన శ్రీ సంజీవరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు సత్యనారాయణరాజు, బ్రహ్మానందరెడ్డి గారలు 'బుర్రకథదళం'వలె శ్రీకాకుళం నుండి సూళ్లూరుపేటవరకు పర్యటిస్తూ, ఆ మంత్రివర్గంపై చేసిన నీచమైన ప్రచారం కాంగ్రెస్ క్రమశిక్షణకు వ్యతిరేకమైనది కాదా?

ప్రకాశంపంతులుగారు ప్రొద్దుటూరు వుప ఎన్నిక సందర్భంలో యిచ్చిన ప్రకటన కాంగ్రెస్ క్రమశిక్షణ బద్ధమై వున్నదా?

గతంలో యిన్ని సంఘటనలు జరిగినప్పుడు వూరకుండి, యీనాడు తమ వ్యతిరేకవర్గం వారిని కాంగ్రెసునుండి ఏవిధంగానైనా బయటకు పంపి, తమ ముఠా పాలనా మార్గాన్ని నిష్కంటకం చేసుకోవాలని ప్రయత్నించడం విపరీతంగా వున్నది.

ప్రభుత్వం ఏదైనా సంస్కరణ ప్రవేశ పెడుతుంటే దానిపై తమ అభిప్రాయాలు వెలిబుచ్చే స్వేచ్ఛ కాంగ్రెస్‌వాదికి లేదా? యిది క్రమశిక్షణా విరుద్ధమౌతుందా? ఈ విధంగా పరిగణించేటట్లయితే కేంద్రప్రభుత్వ విధానాలు, పరిపాలనా లోపాలకు సంబంధించి నిత్యంజరిగే విమర్శలు, అభిప్రాయ ప్రకటనలు క్రమశిక్షణా విరుద్ధమేగదా? భూసంస్కరణలు, సహకారవ్యవసాయం లాంటి సమస్యలమీద గూడా పార్లమెంటులో తీవ్ర విమర్శలు జరిగాయే, వాటిని అగ్రనాయకులు క్రమశిక్షణా విరుద్ధచర్యలుగా పరిగణించలేదే! గవర్నరుగా హరేకృష్ణ మెహతాబు కంటే— నెహ్రూ, ఢేబరు, రాజేంద్రప్రసాదు లాంటి పెద్దలు సమర్థించిన— వినోబా భూదానోద్యమాన్ని విమర్శించినవ్యక్తి దేశంలో మరొకరున్నారా? అతనిమీద చర్యతీసుకోలేదేమి? అభిప్రాయ ప్రకటనా స్వేచ్ఛ కాంగ్రెస్‌లో ఎప్పుడూ

—కొరవ 12 వ పేజీలో

### ఆంధ్ర భావతరంగాలు

మా రాజకీయ పరిశీలకుడు

### కె. సి. కెనాలు మీద బెట్టిన 4 కోట్లు నిరుపయోగం!

కె. సి. కెనాలు పునర్నిర్మాణానికి ఖర్చయిన 3 కోట్ల 90 లక్షల రూపాయలు పరమ దండుగని తేలింది. దీనివల్ల 3 లక్షల ఎకరాలు సాగవుతుందనుకుంటే, 300 ఎకరాలు మాత్రమే అదనంగా సాగవుతున్నదట. అంటే చిల్లిగవ్వ ఖర్చుబెట్టని ఒకమైనరు ఇర్రిగేషన్ చెరువుక్రింద సాగయినంతగూడా లేదన్నమాట. ఇక దీని నిర్మాణంలో జరిగిన దుర్వ్యయం చెప్పనలేదు. సిమెంటు స్వేచ్ఛగా బయట బజారుకు పోయింది. 1:4 నిష్పత్తిలో సిమెంటు యిసుక కలుప వలసివుంటే ఒకటికి 10పాళ్లు గూడా కలుపబడింది. లైనింగు ప్రభుత్వం నిర్ణయించిన మందంలో లేదు. అన్నీ అవకతవకలే, దుర్వ్యయాలే! ఇవన్నీ ప్రజల విమర్శగాదు, ప్రభుత్వం నియమించిన కమిటీ అభిప్రాయాలు.

సంజీవరెడ్డిగారి ప్రాంతీయతత్వానికి, పాలనా దక్షతకు యిది చక్కని సాదృశ్యం!

కట్టుకోవాలని అపేక్ష కలుగుతున్నది



రాయవరపు శంకరయ్య అండ్ సన్సు

EXPERTS IN SILKS

ట్రంకురోడ్డు (Tel : 138) నెల్లూరు

RATES ARE FIXED PLEASE

## అంజలీదేవి అదృష్టము- ఆదినారాయణరావు సంగీతము- రెహమాన్ ట్రిక్ ఫొటోగ్రఫీలతో-

★

# అపూర్వప్రజాదరణ, లక్ష్మీప్రసన్నత పొందిన 'సువర్ణసుందరి'- నెల్లూర్లో రజితవారోత్సవం

అంజలీదేవి అదృష్టము, ఆదినారాయణ రావు సంగీతము, రెహమాన్ ట్రిక్ ఫొటోగ్రఫీ-యీ విశేషాలతో ఏ తెలుగు చిత్రమూ పొందని ప్రజాదరణ, లక్ష్మీప్రసన్నత పొందిన "సువర్ణసుందరి" రజితవారోత్సవం, నెల్లూరు వినాయక సినిమాలో, 28 తేది, బ్రహ్మాండంగా జరిగింది.

అంజలీపిక్చర్స్ అధిపతి ఆదినారాయణ రావు, అధినేత్రి శ్రీమతి అంజలీదేవి, ఏ. నాగేశ్వరరావు, రేలంగి, రాజసులోచన, సుమ్మడి వెంకటేశ్వరరావు, పేకేటి శివరాం; దర్శకుడు వేదాంతం రాఘవయ్య, వినోదా అధినేత సుందర్‌లాల్ నహాతా ప్రభృతులు యీ మహోత్సవంలో పాల్గొన్నారు.

ఉదయం 10 గంటలకు ప్రారంభం కావల సిన యీ మహోత్సవం-తారలు రావడం ఆలస్యమైనందున-మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమై, 2 గంటలకు ముగిసింది. ప్రేక్షకులతో హాలు క్రిక్కిరిసి పోవడమే గాక, అయిదు గంటలసేపు నుంచున్న చోటనుండి కదిలినవారు లేరు (అసలు కదలటకు సందు కూడా లేదనుకోండి). పోలీస్ అతి సమర్థవంతంగా బందోబస్తు ఏర్పరచి, ఒక్క చిన్న సంఘటనకూడా ఆస్కారం లేకుండా చేసింది. ప్రత్యక్షంగా పర్యవేక్షణచేసిన డిప్యూటీ సూపరింటు శ్రీ నబి ప్రత్యేకాభినంద నీయుడు.

కొన్ని వేలమంది ప్రేక్షకులు గంటలపర్యం తం కాచుకొనివుండగా, తారలు తీరికగా అక్కడ ఉదయం 7 గంటలకు బయలుదేరి, రెండుగంటలు ఆలస్యంగా, మధ్యాహ్నం 12 గంటలకు దిగారు. విసుగుజెందిన కొంతమంది పెద్దలు పెక్కుమంది వెళ్లిపోయినా, సినిమాహాలు వేలంవెర్రి జనంతో క్రిక్కిరిసే వుండినది. అదే ఏ రాజకీయ నాయకుడో అయిదునిముషాలు ఆలస్యమైతే, సహించలేరు ప్రజలు. సినిమా జనమంటే యిదేమి వేలం వెర్రి, యిదేమిపిచ్చో, యిదేమిమోజో ఆశ్చర్యం! ఏమైనా యీ వేలంవెర్రిని తగ్గించుకోవడం అత్యంతవసరం.

పలుకులలో, నెల్లూరువారైన రమణారెడ్డి రాకపోవడం విచారకరమన్నారు. ఇతర దేశాలలోవలె ప్రజాభ్యుదయకరమైన సాంస్కృతిక చిత్రాలు మనదేశంలో తీయబడదం



శ్రీమతి అంజలీదేవి

లేదని, దానికి ప్రభుత్వం అవకాశం కలుగ చేయడంలేదని, దానికి ప్రభుత్వ వార్తా చిత్రాలవల్ల మాత్రం దేశంలో ఏమిజరుగు తున్నది కొంత తెలుస్తున్నదని, కాని, మన సినిమా యజమానులు వాటిని ప్రదర్శించడం మానివేశారని, యికముందైనా వాటిని ప్రదర్శించడం అవసరమని విజ్ఞప్తిచేశారు. అంజలీదేవి నూరుచిత్రాలు పూర్తిఅయినప్పుడు తాను 50 వేల రూపాయలు ఏదైనా వైద్యసంస్థకు సహాయం చేయగలనని పత్రికలలో ప్రకటించారని, కేవలం వేల తేదననే కాని దానం చెయ్యాలని, నూరేళ్లు తీవించగలమని ఉహా యించాలకోసం మేలెవున్నదని, కావున అంజలీ

మాచినా అత్యవస్తే కల్గిందన్నారు. కాబమీద కన్నువుంచి, కళకు యింతసేవ చేయడం విశేష మన్నారు. భరతనాట్యం లో లోపం యిన వేదాంతం రాఘవయ్య గారిని, సినిమారంగం పంపాయించిందన్నారు. విందయకు వశీకరంలో నాగేశ్వరరావుపోటి నటుడు లేడని, అఖిల భారతరంగంలో కూడా దిలీప్‌కుమార్ కంటే నాగేశ్వరరావే మేటినటుడుగా గుర్తింపబడ్డాడని, విదేశాలలో యితర రాష్ట్రాలలో ఇంతటి విలువను, ముద్రను గడించిన నాగేశ్వరరావు ఆంధ్రుడు కావడం గర్వకారణమన్నారు. ఏనాడు 'ఫేడ్ కాని (మాసిపోని) వ్యక్తి రేలంగని, పాలల్లో చక్కెర కలిసిపోయినట్లు వీరి హాస్యం మిళితమైపోతుందని, ఎన్ని సార్లు చూచినా వారి హాస్యం వెగటుకలిగించదని, ఆంధ్రులకు ప్రశస్తమైన నటుడు వెంకట్రామయ్య గారని అన్నారు. తారలలో అన్ని రసములు ఒప్పించగలిగిన తార అంజలీదేవని, ఈమె నటనాకౌశలంతో నాట్యకౌశలంధిం పరిపూర్ణమైందని, నిజమైన ఆర్టిస్టుకు ఏ రసమైనా ఒకటేనని దానికి నిదర్శనం అంజలీదేవని అన్నారు.

### బహుమతుల పంపకం

చిత్రప్రదర్శకులు వినాయక సినిమావారు నిర్మాతకు, దర్శకునికి, తక్కిన నటీనటులకు రజితపాత్రలను బహూకరించారు. నిర్మాతలు తారలకు, (అంజలికి కూడా!) కెమెరామెన్ రెహమాన్‌కు, చిత్రప్రదర్శకులు వినాయక సినిమావారికీ, పనేసియా అధిపతి సుందర్‌లాల్ గారికి బంగారు లక్ష్మీప్రతిమ అమర్చబడిన రజిత మండపాలను బహూకృతిగా యిచ్చారు. ఇదేగాక అవతారాలకు షీల్డులు, మగతారలకు సువర్ణ కంకణములుకూడా బహూకరించారు.

నటీనటులకు, జరిగిన బహూకృతులలో నిర్మాతల విచక్షణ చూపడం శోచనీయంగా వుంది. తెలుగు చలనచిత్ర రంగములో, సువర్ణసుందరిలోకూడా, తనకిచ్చిన పాత్రను ప్రతిభాపూర్వకంగా నిర్వహించి, ప్రజా హృదయాలను స్పందింపజేసిన నటుడు సుమ్మడికి చిన్న బహూకృతి యివ్వకం న్యాయంగా కనుపడలేదు. నిస్సంతానం రాజ సులోచన కంటే తీసిపోయాడా సుమ్మడి?

బహూకృతులు డి. యస్. పి. సతీమణి శ్రీమతి విమలాఆనందరాంగారి చేతిమీదుగా జరిగాయి.

—కొరవ కిశోర్ కుమార్

# పౌరాణిక చిత్రాలేగాదు - జానపదాలుగూడ నీతిబోధకాలేనని అంజలి

## సినిమా తారలూ సామాన్యులేనే!

మొన్న అంజలీదేవి సువర్ణ సుందరి రజితోత్సవ సభలో ప్రసంగిస్తూ, తన భర్త ఆదినారాయణరావును "మా ఆయన" అని అతి సహజంగా సంబోధించింది. సినిమావాళ్లంటే మరో ప్రపంచానికి చెందినవారని ప్రజలలో ఒక అపోహ. కాని సినిమా వారూ సామాన్యులేనని పై సంబోధన ధృవపరుస్తున్నది గదూ!

# నటీనటులకు సత్కారం- నిర్మాతలకు అభినందనలు

సభకు నార్లమెంటు సభ్యులు శ్రీ బెజవాడ లక్ష్మీనరసారెడ్డిగారు అధ్యక్షత వహించారు, మునుపూరు కోదండరామిరెడ్డిగారు వేదికమీద ఆసీనులైన నటీనటులను పరిచయం చేస్తుండగా, వినాయకసినిమా యజమాని శ్రీ రామమూర్తిగారు, వారందరి మాలాలంకృతులను చేశారు.

### అంజలీదేవి యిప్పుడే ఏదైనా దానంచెయ్యాలి

లక్ష్మీనరసారెడ్డిగారు తన తొలి దేవిగారు నూరుచిత్రాలు పూర్తిఅగునవరకు ఆగనుండా, యిప్పుడే యిన్నయదలచిన మన ఆరోగ్యాభివృద్ధికి అవసరమని ప్రార్థిస్తున్నా నన్నారు.

స్టేట్ పీటర్స్ హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ సి. వి. పాల్. నరసింహారావు-కు నటీనటులనుగూర్చి, సువర్ణసుందరిచిత్రాన్నిగూర్చి మాట్లాడారు. వారి ఉపన్యాసం కేవలం స్తోత్రంగా సాగించిందిలెండి!

తర్వాత మునుపూరు కోదండరామిరెడ్డిగారు ప్రసంగించారు. సువర్ణసుందరిని ఎన్నిసార్లు




# నెల్లూరు నలుచెరగుల్లో

విమర్శకుడు

## కావలి-కనుపూరు కాల్వల ఆశగూడా పోయింది!

### వీటిని ద్వితీయ ప్రణాళికలో చేర్చే అవకాశం లేదని డా. గోపాలరెడ్డిగారికి శ్రీ హాఫీ లేఖ

### గోకుల బృందావనం

### క్షయాసుపత్రికి మరొక 20 పడకల వార్డు

### సువర్ణ సుందరి రజతవారోత్సవం: చిన్న సంఘటన

### ధర్మసంపుంవారికి ఒక సూచన

### డాక్టరు దిట్టకవి రామచంద్రరావు గారి కాలధర్మం

### పి. సి. కి క్రొత్త పదవులు

### రైలు ప్రమాదంలో రెండు కాళ్లు విరిగిన స్త్రీ

### కందమూరు హత్య కేసు [illegible]

### అంబర్ చరఖా కేంద్రం

### స్టెయిన్‌లెస్ స్టీల్ తూకం

### పారిశ్రామిక శిక్షణ సంస్థ

### మంచి ఆఫీసరు మార్పు

### శ్రీ మహబూబ్‌ఖాన్ యిల్లు సోదా

### రోటరీ క్లబ్బు

### బజారు ధరలు

| | | |
|---|---|---|
| [illegible] | పుట్టి 1 కి | 325.0.0 |
| [illegible] | .. | 335.0.0 |
| [illegible] | .. | 250.0.0 |
| రాగులు | .. | 360.0.0 |
| కొర్రలు | .. | 420.0.0 |
| [illegible] 100 | | 44.8.0 |

### నీటిమట్టం

| | |
|---|---|
| నెల్లూరు ఆనకట్టమీద | 0. 2 అ. |
| సంగం ఆనకట్టమీద | 0. 6 .. |
| నెల్లూరు చెరువు | 14. 3 .. |
| కనిగిరి రిజర్వాయరు | 17. 0 .. |
| ఉళ్ళూరు .. | 5. 3 .. |

### వర్షం

### రాజకీయ బాధితులు

### సవరణలు

## శివారెడ్డి పద్యాలు

### స్వర్గీయ బులాప్ (కావలి)

### చిత్రమైన జబ్బు (స్వవిషయము)

### అంజలి

### ఆంధ్రప్రదేశ్ ప్రజాప్రతినిధులు

### నందలూరు డి॥ ము॥ కోర్టులో

O. S. No. 152 of 55

కేసు 16-12-57 తేదీకి వాయిదా పడినది; ఉదయం 11 గంటలకు హాజరు కావలెను.

ఇట్లు, [illegible] మునసబు కోర్టు.

(1) ... 1390 (5) 0-06 ...

(2) ... 1390 (8) 0-48 ...

(3) ... 1354 (3) 1-01

(4) ... 55 (3) ... 2-3 ...

(5) ... 54 (3) ... 0-30 ...

